# NSS - EKTA DIVAS RALLY (2022 - 2023)

## ఐక్యతాగానం ఆలపించాలి

**దిశ, చార్మినార్:** ఆజాదీకా అమృత్ మహోత్సవం వేళ జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రాధాన్యత మరింత పెరిగిందని, సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యతాగానం ఆలపించాలని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ బాల భాస్కర్ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు, డబ్ల్యూఈసీ విద్యార్థి సభ్యులు ఐక్యతా ప్రమాణం చేసి సోమవారం ర్యాలీ తీశారు. దేశం భిన్నత్వంలో ఏకత్వానికి, జాతీయ సమైక్యతకు ప్రతిరూపం అన్నారు. విద్యార్థులు కుల, మత రహిత ఐక్యతా భావన పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. డీ నాగరాజు అన్నారు. డా. జయా కాగడా, ఎన్‌సీసీ ఆఫీసర్ డా. కృష్ణవేణి, డబ్ల్యూఈసీ కన్వీనర్ డా.శ్రీదేవి తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

దిశ
Tue, 01 November 2022
https://epaper.dishadaily.com/c/7072

ప్రభుత్వ సిటీ కళాశాలలో

## జాతీయ ఐక్యత దినోత్సవం




కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సిటీ కళాశాల విద్యార్థులు

చార్మినార్, అక్టోబరు 31 ప్రభాతవార్త : జాతీయ ఐక్యత దినోత్సవాన్ని సోమవారం ప్రభుత్వ సిటీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ స్ఫూర్తితో మనమంతా ఐక్యత గానం ఆలపించాలని కోరారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినం సందర్భంగా సిటీ కళాశాల ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి వాలంటీర్లు,వెక్ విద్యార్థులు ఐకత్య ప్రమాణం చేసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్.నాగరాజు,డాక్టర్ జయ కాగడా, ఎన్‌సిసి అధికారి డాక్టర్ క్రిష్ణవేణి,వెక్ కన్వీనర్ డాక్టర్ శ్రీ దేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ స్ఫూర్తితో ముందుకుసాగాలి

**నవతెలంగాణ-ధూల్‌పేట్**



సర్దార్ పటేల్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని, అందరూ ఐక్యతాగానం ఆలపించాలని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. పటేల్ జన్మదినం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు, డబ్ల్యూఈసీ విద్యార్థి సభ్యులు ఐక్యతా ప్రమాణం చేసి రాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ వేళ జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రాధ్యానత మరింత పెరిగిందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి, జాతీయ సమైక్యతకు ప్రతిరూపమని ఎఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.డి.నాగరాజు తెలిపారు. భవిష్యత్ పౌరులైన విద్యార్థులు కులమత రహిత ఐక్యతా భావన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జయా కాగడా, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్.కృష్ణవేణి, డబ్ల్యూఈసీ కన్వీనర్ డాక్టర్.శ్రీదేవీ పాల్గొన్నారు.

**సాక్షి**

## ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్..

సంతోష్‌నగర్: సీబీఎస్‌సీ మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్రీయ ఐక్యతా దినం సందర్భంగా డిఫెన్స్ లాబొరేటరీస్ స్కూల్‌లో ఏక్తా రన్ నిర్వహించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్.. భారత్ మాతాకీ జై.. అంటూ నినాదాలతో పాఠశాల డీఆర్‌డీఓ టౌన్‌షిప్ మార్మోగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సూపర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

**సిటీ కళాశాలలో..**

చార్మినార్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ వేళ జాతీయ ఐక్యతా దినోత్సవం ప్రాధాన్యత మరింత పెరిగిందని, సర్దార్ పటేల్ స్ఫూర్తితో అందరూ ఐక్యతాగానం ఆలపించాలని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ బాలభాస్కర్ పిలుపునిచ్చారు. పటేల్ జన్మదినం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు, డబ్ల్యూఈసీ విద్యార్థి సభ్యులు ఐక్యతా ప్రమాణం చేసి ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ డి.నాగరాజు, డాక్టర్ జయకాగడా, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ కృష్ణవేణి, డబ్ల్యూఈసీ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




డిఫెన్స్ లాబొరేటరీస్ స్కూల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు తదితరులు

**గోల్కొండ మహిళా డిగ్రీ కళాశాలలో..**

గోల్కొండ: భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ముందుగా ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలోని సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన గొప్ప...



గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యత ప్రతిజ్ఞ చేస్తూ..

ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.సుచిత, అధ్యాపకులు గంగాధర్, కిరణ్మయి, పి.అశోక్, డాక్టర్ అన్వరుద్దీన్, అజర్ అహ్మద్, ఎస్ఎఫ్ రజనీష్ పాల్గొన్నారు.

**సెయింటాన్స్ పాఠశాలలో..**

విజయనగర్‌కాలనీ: భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని విజయనగర్‌కాలనీ సెయింటాన్స్ బాలికోన్నత...




సెయింట్ ఆన్స్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సిస్టర్ విజయరాణి తదితరులు

31న రాష్ట్రీయ ఏక్తా దివస్ పేరిట వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయరాణి పేర్కొన్నారు. ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు విజయనగర్‌కాలనీ పాఠశాలలో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. సిస్టర్ రోజ్, ఉ...